ధ్వంసం అవుతున్న బస్‌షెల్టర్లు

వాహనాలు ఢీకొనడంతో దెబ్బతిన్న వైనం

గుర్రంకొండ: రాజంపేట ఎంపీ వెంకట మిథున్‌రెడ్డి, ఎన్‌హెచ్ 340 వారు లక్షలాది రుపాయల నిధులు వెచ్చించి నిర్మించిన బస్‌షెల్టర్లు ధ్వంసం అవుతున్నాయి. వేగంగా వచ్చే వాహనాలు అదుపుతప్పి వీటిని ఢీకొంటున్నాయి. దీంతో ఇవి పూర్తి స్థాయిలో దెబ్బతినడంతో ప్రయాణికులు నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల యజమానుల దగ్గర దళారులు నష్టపరిహారం వసూలు చేసుకొని జేబులు నింపుకొంటున్నారు. కనీసం బస్‌షెల్టర్లకు మరమ్మతులు చేయిస్తే సౌకర్యంగా ఉంటుందని ప్రజలు అంటున్నారు.

తలారివాండ్లపల్లె వద్ద..

గుర్రంకొండ–వాల్మీకిపురం మార్గంలోని తలారివాండ్లపల్లె క్రాస్ వద్ద రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి అభివృద్ధి నిధులతో బస్‌షెల్టర్ నిర్మించారు. ఐదు గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే తలారివాండ్లపల్లె క్రాస్‌వద్దకు చేరుకోవాల్సిందే. మండుటెండకు, వర్షాలకు నిలువ నీడలేక ఇబ్బంది పడేవారు. నాలుగేళ్ల క్రితం ఎంపీ నిధులతో ఇక్కడ బస్‌షెల్టర్ నిర్మించారు. నిర్మించిన ఏడాదికే లారీ వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో పూర్తిగా ధ్వంసమైంది. కనీసం మొండిగోడలతో బస్‌షెల్టర్ ఆనవాళ్లు లేకుండా పోయాయి. ఈ సంఘటనపై అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఇంతవరకు పరిహారం ఇవ్వలేదు. మరమ్మతులు చేపట్టలేదు. .



దిగువతొట్లివారిపల్లె వద్ద బస్‌షెల్టర్‌పైకి దూసుకెళ్లిన లారీ

గుర్రంకొండలో ..

గుర్రంకొండ పట్టణానికి సమీపంలో ఇందిరమ్మ కాలనీ వద్ద ఎన్‌హెచ్ 340 నిధులతో ఏడాది కిందట బస్‌షెల్టర్ నిర్మించారు. ఇందిరమ్మ కాలనీలో సుమారు 900 ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ప్రతినిత్యం వందలాది మంది ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఆరునెలల కిందట ఓ సిమెంటు లారీ బస్‌షెల్టర్‌ను ఢీకొంది. ఈసంఘటనలో సగం బస్‌షెల్టర్ దెబ్బతింది. పైకప్పుకూడా దెబ్బతినడంతో నిరుపయోగంగా మారింది. దీంతో బస్‌షెల్టర్ వైపు వెళ్లాంటే ప్రజలు హడలెత్తిపోతున్నారు. కాలనీవాసులకు, ప్రయాణికులకు నిలువనీడలేక ఇబ్బంది పడుతున్నారు. ఈసంఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందింది. అయితే ఇంతవరకు బస్‌షెల్టర్‌కు మరమ్మతులు చేపట్టకపోవడం గమనార్హం.

దిగువతొట్లివారిపల్లె క్రాస్ వద్ద..

మండలంలోని చెర్లోపల్లె పంచాయతీ దిగువతొట్లివారిపల్లె క్రాస్ వద్ద ఎంపీ అభివృద్ధి నిధులతో గతంలో ఇక్కడ బస్‌షెల్టర్ నిర్మించారు. ఐదు గ్రామాలకు చెందిన వందలాది మంది ప్రజలు ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించడానికి ఇక్కడికి చేరుకొంటారు. రెండునెలల క్రితం లారీ వేగంగా వచ్చి ఢీకొనడంతో గోడలు, పైకప్పు దెబ్బతిన్నాయి. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఇంతవరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

దళారుల పాలైన నష్టపరిహారం

తలారివాండ్లపల్లె క్రాస్ వద్ద వాహనం బస్‌షెల్టర్ ఢీకొన్న సంఘటనపై కొంతమంది నాయకులు రంగప్రవేశం చేశారు. వాహన యజమానితో రాజీ చేసుకొని తాము మరమ్మతు చేయిస్తామని నమ్మబలికి నష్టపరిహారం వసూలు చేశారు. అయితే ఇంతవరకు మరమ్మతు చేయించలేదు. గుర్రంకొండ ఇందిరమ్మకాలనీ వద్ద ఉన్న బస్‌షెల్టర్‌ను సిమెంటు లారీ ఢీకొన్న సంఘటనలో కొంతమంది దళారులు జోక్యం చేసుకొని సదరు వాహనాదారుడి దగ్గర నష్టపరిహారం కింద డబ్బులు వసూలు చేసుకుని జేబులు నింపుకొన్నారు. అయితే ఇంతవరకు మరమ్మతులు చేపట్టలేదు.

విచారణ జరిపిస్తాం



బస్‌షెల్టర్లు ధ్వంసం చేసిన సంఘటనలకు సంబంధించి బాధ్యలను విచారిస్తాం. దిగువతొట్లివారిపల్లె బస్‌షెల్టర్‌కు మరమ్మతులు చేయిస్తామని గ్రామ పెద్దలు చెప్పారు. మిగిలిన వాటి ధ్వంసంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులైె వారిపై చర్యలు తీసుకొంటాం. – దిలీప్‌కుమార్, ఎస్‌ఐ, గుర్రంకొండ

వైవీయూ అధ్యాపకురాలికి పురస్కారం



వినోదినికి పురస్కారం అందజేస్తున్న అతిథులు

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆచార్యులు డాక్టర్ ఎం.ఎం.వినోదిని ఆదివారం ఎదిరెపల్లి మశమ్మ స్మారక అవార్డు అందుకున్నారు. నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో ఎదిరెపల్లి మశమ్మ స్మారక పురస్కార ప్రదానోత్సవం నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధిపతి ఆచార్య కాశీం ముఖ్య అతిథిగా విచ్చేసి పురస్కారం, రూ.20 వేల నగదు, జ్ఞాపిక అందజేశారు.

వైఎస్సార్‌సీపీ పీలేరు మండల కమిటీల నియామకం

పీలేరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీలను నియామిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

పీలేరు మండల కమిటీ...

అధ్యక్షుడిగా దండు జగన్‌మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సంజీవ, ఎ.ఎస్. షాజహాన్, ప్రధాన కార్యదర్శులుగా శ్రీనాథరెడ్డి, బారేషా, గుర్రం సురేంద్రరెడ్డి, ట్రెజరర్ జయచంద్రారెడ్డి, కార్యదర్శులు దాదావల్లి, శేఖర్‌రెడ్డి, షఫూరా, కదిరి రఫీ, ఎస్.ఆర్. సానం, సభ్యులుగా సురేష్, వీరమోహన్, అల్లాబక్షు, సాంబశివరెడ్డి, రెడ్డిబాషా, సుకుమార్, షరీఫ్, ప్రసాద్, జోహార్‌బాషా, పూర్ణచంద్రసాయి, ఫైరోజ్, ముజాహిద్, మస్తాన్, షాహూర్‌బాషా, హసన్‌బాషా నియమితులయ్యారు.

వాల్మీకిపురం మండల కమిటీ..

అధ్యక్షులుగా నీళ్ల భాస్కర్, ఉపాధ్యక్షులుగా శంకర, శివారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా చిన్నానాయుడు, విశ్వనాథ, వీరంరెడ్డి, ట్రెజరర్ రమేష్, కార్యదర్శులు సాదిక్, శంకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఇబ్రహీం, మధురెడ్డి, రమణమ్మ, మల్లయ్య, సభ్యులుగా కుమార్‌రెడ్డి, వెంకటరమణ, వాసు, హరి, స్వామిరెడ్డి, మోహన్‌రెడ్డి, గుర్రప్ప, ఖాసీంసాహెబ్, వేణు, సురేంద్రరెడ్డి, సర్దార్, కిషోర్ నియమితులయ్యారు.

కలికిరి మండల కమిటీ: అధ్యక్షులుగా సి. రమేష్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా విజయరెడ్డి, ఖాదర్‌వల్లి, ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్, సునీల్‌కుమార్‌రెడ్డి, నూర్‌మహమ్మద్, ట్రెజరర్ ప్రవీణ్, కార్యదర్శులు విశ్వనాథ, సయ్యద్‌బాషా, రాజేశ్వరి, రెడ్డిశేఖర్, షామీర్‌ఖాన్, మదార్‌సాహెబ్, సభ్యులుగా హసన్‌అలి, భాస్కర, బావాజి, యర్రయ్య, రామయ్య, అన్సర్ షరీఫ్, షేక్ రబ్బానీ, శామ్యూల్, సఫియా, మదార్‌సాహెబ్, జగన్‌మోహన్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, గణేష్, వీరభద్రయ్య నియమితులయ్యారు.

కలకడ మండల కమిటీ...

అధ్యక్షులుగా కమలాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా యుగంధర్‌నాయుడు, నాగభూషణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా రవీంద్రకుమార్, అంజన్‌కుమార్, కుమార్‌రెడ్డి, ట్రెజరర్ ద్వారకనాథరెడ్డి, కార్యదర్శులు భాస్కర, ప్రసాద్, జిలానీబాషా, శ్రీనివాసులు, రామకృష్ణనాయక్, పురుషోత్తంరెడ్డి, సభ్యులుగా రఘుపతినాయుడు, రవికుమార్, రియాజ్‌అలి, రామచంద్ర, వెంకటరమణ, చంద్రానాయక్, ఖాదర్‌బాషా, మహబూబ్‌బాషా, షఫీవుల్లా, సుబ్రమణ్యం, రేఖానందరెడ్డి నియమితులయ్యారు.

కేవీపల్లె మండల కమిటీ...

అధ్యక్షులుగా ఎం. వెంకటరమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా విజయభాస్కర్‌రెడ్డి, అశోక్, ప్రధాన కార్యదర్శులుగా ఖాదర్‌బాషా, గోవర్ధన్, సురేంద్రరెడ్డి, ట్రెజరర్ యర్రమరెడ్డి, కార్యదర్శులు రెడ్డెప్ప, రెడ్డిమోహన్, రాజన్న, విజయకుమార్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, సభ్యులుగా మునీర్‌బాషా, చంద్ర, జగదీష్, సుబ్బానాయక్, వీరభద్ర, జగదీష్, కరుణాకర్, ఫిరోజ్‌ఖాన్, వెంకటయ్య, రామిరెడ్డి, నాగార్జునరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగయ్య, దేవేంద్రరెడ్డి నియమితులయ్యారు.

గుర్రంకొండ మండల కమిటీ...

అధ్యక్షులుగా ముక్తియార్‌అహమద్, ఉపాధ్యక్షులుగా గణేష్‌కుమార్, ఆరీఫ్‌బాషా, ప్రధాన కార్యదర్శులుగా రమేష్, రాజ, గౌస్‌అహ్మద్, ట్రెజరర్ మురాషావలి, కార్యదర్శులు చాన్‌బాషా, అస్లామ్‌బాషా, ఇర్షాద్, శేఖర, మహబూబ్‌బాషా, భానుప్రకాష్, సభ్యులుగా రవికుమార్, ఉమాశంకర్, ఈశ్వరయ్య, కె. నారాజిముల్లు, దాసు, శివకుమార్, బాబు, షాహీర్‌బాషా, హసీమ్‌బాషా, మున్నా, ఫక్రుద్దీన్, ఇర్ఫాన్‌బాషా, దస్తగీర్‌సాబ్, షకీల్‌అహ్మద్ నియమితులయ్యారు.

విశేష పూజలందుకున్న అనంతపురం గంగమ్మ

లక్కిరెడ్డిపల్లె : మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ గంగమ్మ దేవత ఆదివారం భక్తులచే విశేష పూజలు అందుతున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కాకుండా ఇతర మండలాలు, జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో పోటెత్తింది. ఆలయ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, ఆలయ ప్రత్యేక అధికారి రవీందర్ రాజులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ పూజారులైన ఆదిమూలం వంశీయులు అనంతపురం గంగమ్మ దేవత దర్శనం కల్పిస్తూ అమ్మవారిని ప్రత్యేక అలంకరణలతో అర్చనలు, అభిషేక పూజలు నిర్వహింప చేశారు. అమ్మవారికి మొక్కులు ఉన్న భక్తులు బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

చారిత్రక నవలా రచనలో మేటి



పవన్‌కుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న అతిథులు

కడప కల్చరల్ : చారిత్రక నవలా రచనలో అజీజ్ మేటిగా నిలుస్తున్నారని యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పరిశోధక విద్యార్థి ఎం.పవన్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో 127వ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచయిత అజీజ్ జీవిత విశేషాలను వివరించారు. అధ్యాపకులు ప్రసాద్ బాబు అజీజ్‌ను రచయితగా ప్రోత్సహించారని తెలిపారు. చరిత్ర విద్యార్థి కాబట్టి వెలుగులోకి రాని నిజాల్ని, పోరాటాల్ని బయటకు తేవాలన్న తపన ఉన్నట్టు అతని రచనల వల్ల తెలుస్తుందన్నారు. పలు ప్రముఖ వారపత్రికల్లో చారిత్రక అంశాలను చారిత్రక సత్యాలు శీర్షికన సీరియల్స్‌గా రాశారన్నారు. వాటిలో ప్రాచుర్యం పొందిన నవలల గురించి తెలిపారు. రచయిత అజీజ్ తన స్పందనను తెలుపుతూ 'తన జీవిత సాహిత్యాలపై' నెలనెలా సీమ సాహిత్యంలో చోటు కల్పించినందుకు విశ్వవిద్యాలయ అధికారులకు, బ్రౌన్ సంచాలకులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమ ప్రారంభంలో అజీజ్ రచించిన 'టిప్పు సుల్తాన్' అనే పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు.

ఆస్వాదిద్దాం...ఆనందం పంచుదాం

అంకితభావంతో కష్టపడితే విజయాలు మన సొంతం

మదనపల్లె సిటీ: కొత్త సంవత్సరం అంటేనే మరో ఆశ...నూతనోత్సాహం, కొంగొత్త ఆశలతో మరో ఏడాదికి అడుగులేసే వేడుక, గడిచిన సంవత్సరం ఇచ్చిన అనుభవాలతో, భవిష్యత్ ప్రణాళికలతో ముందుకు సాగే ఆనంద కేళి.. జీవితంలో సంతోషం, బాధ, సంతృప్తి, ఆత్మవిశ్వాసం అన్నీ సమపాళ్లలో ఉంటేనే సంపూర్ణమవుతుంది. ఈ సందర్భంగా 2023లో ఇచ్చిన అనుభవాలతో పాటు రాబోయే కొత్త ఏడాదిలో ఆశిస్తున్న మార్పులు, ఆలోచనలను 'సాక్షి'తో పంచుకున్నారు.

సరైన నిర్ణయాలతో మంచి భవిష్యత్తు



ఎప్పుడైనా సరే.. కొత్త సంవత్సరం అందించే ప్రోత్సాహం విభిన్నంగా ఉంటుంది. జీవితంలో ఆటుపోట్లు అతి సహజం. గత అనుభవాలను బట్టి మరింత జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. పట్టుదలతో ముందుకు సాగితే విజయం తథ్యం. గ్రూప్–1లో మొదటి ప్రయత్నంలో రాకపోయినా రెండో ప్రయత్నంలో ర్యాంకు సాధించాను. డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యాను. కష్టపడితే దేనినైన సాధించవచ్చు. –షేక్ అయిషా, గ్రూప్–1 విజేత, మదనపల్లె

సాహిత్య సంవత్సరం అవ్వాలి



ప్రకృతి, సమాజం సుభిక్షంగా ఉన్నప్పుడే సంతోషమైనా, ఆనందమైనా సామాన్యుడు సైతం సగౌరవంగా బతికినప్పుడే ఏ సంబరమైనా, ఈ కొత్త ఏడాది అందరికి అనువైన అవకాశాలు అందించాలి. రాష్ట్ర ఉర్దూ అకాడమీ సంవత్సరానికి 2023 సంవత్సరానికి అత్యుత్తమ అబ్దుల్‌హక్ అవార్డు వచ్చింది. సాహిత్యం ప్రజల గొంతుకగా కొనసాగినప్పుడు సామాన్య ప్రజల కోసం మాట్లాడినప్పుడు ఫలితాలు ఉన్నతంగా ఉంటాయి. అధికార యంత్రాంగం సాహిత్యం సూచించే మార్పులను ఆహ్వానించగలగాలి. –బాబా ఫక్రుద్దీన్ (ఖమర్‌అమీని), ఉర్దూ రచయిత, మదనపల్లె

బస్సు, స్కూటర్ ఢీ

గాలివీడు : వైఎస్సార్ వెలిగల్లు రిజర్వాయర్ ఎడమ కాలువ సమీపంలో ఆదివారం బస్సు, స్కూటర్ ఢీ కొంది. స్థానికుల వివరాల మేరకు కదిరి నుంచి రాయచోటికి వస్తున్న బస్సు గాలివీడు నుంచి తలుపుల మండలం జ్యోతులపల్లె తండాకు చెందిన నాగరాజు నాయక్ ద్విచక్రవాహనంలో వెళ్తుండగా మార్గ మధ్యలో బస్సు ఢీ కొనడంతో నాగరాజుకు కాలు విరిగింది. బాధితుడిని 108లో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు మండల ఎస్ఐ వెంకట శివకుమార్ తెలిపారు.

చలో హార్సిలీహిల్స్

- నూతన వేడుకలకు 10 వేల మందికిపైగా రాక
- 26 ప్రత్యేక బస్సులు ఏర్పాటు



పాత వ్యూపాయింట్ వద్ద ప్రమాదక బండపై యువకుల అత్యుత్సాహం (ఫైల్)

బి.కొత్తకోట: సాధారణ ప్రజల నూతన వేడుకలకు వేదిక బి.కొత్తకోట మండలంలోని హార్సిలీహిల్స్. పేదవాడి ఊటీగా పేరుగాంచిన కొండపై ప్రతిఏటా వేల సంఖ్యలో సందర్శకులు వస్తారు. దీనికి తగ్గట్టు ఏర్పాట్లు లేకున్నా సందర్శనకు మొగ్గ చూపుతారు. వేడుకలు జరుపుకునేందుకు సోమవారం కొండకు 10వేల మందికిపైగా తరలివస్తారని అంచనా. భద్రత చర్యలు, మద్యం తరలింపును అడ్డుకునేందుకు కొండకింద ప్రవేశం వద్ద ఆదివారం చెక్‌పోస్టును ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోల రాకను నిషేధించారు. పొరుగు రాష్ట్రాల మద్యం తెస్తే కేసులు నమోదు చేయనున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, అల్లరి చేసిన కేసులు పెట్టేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారు. సాహా విన్యాసాలు చేస్తూ ప్రమాదాలకు గురికాకుండా సందర్శకులు జాగ్రత్తలు పాటించాల్సివుంది. లేదంటే కోరి ప్రాణాలమీదకు తెచ్చుకున్నట్టే.

వేలసంఖ్యలో రాక

కొండపై వేడుకలు నిర్వహించుకునే సందర్శకుల సంఖ్య వేలల్లో ఉంటుంది. పొరుగు రాష్ట్రాలకు చెందిన సందర్శకులు ఆదివారం రాత్రికే కొండకు చేరుకొని సంబరాలు చేసుకొంటారు. కేక కట్‌చేసి రోడ్లపై సందడి చేస్తారు. వైఎస్ఆర్‌కడప, అనంతపురం, శ్రీసత్యసాయి పుట్టపర్తి, అన్నమయ్య, చిత్తూరుజిల్లాలు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన సందర్శకులు పెద్దసంఖ్యలో తరలివస్తారు. వీరంతా ప్రకృతి అందాల నడుమ వేడకలతో సంబరాలు చేసుకొంటారు. కుటుంబాలతో వచ్చే సందర్శకులు అధికంగానే ఉంటారు. కాగా ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో కొండకు వచ్చే సందర్శకులను కొండపైకి అనుమతించరు. ఆటోలు, ద్విచక్ర వాహనాలతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున నిషేధించారు.

26 ప్రత్యేక బస్సులు: వివిధ ప్రాంతాలను హార్సిలీహిల్స్‌కు 26 ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్టు మదనపల్లె డీఎం వెంకటరమణారెడ్డి తెలిపారు. ప్రయాణీకుల నుంచి సాధారణ చార్జీలనే వసూలు చేస్తామని తెలిపారు. మదనపల్లె–హార్సిలీహిల్స్ మధ్య 10, అంగళ్లు–హార్సిలీహిల్స్ మధ్య 4, బి.కొత్తకోట–హార్సిలీహిల్స్ మధ్య 4, కాండ్లమడుగు–హార్సిలీహిల్స్ మధ్య 8 బస్సులు నడుస్తాయని తెలిపారు. బందోబస్తు కోసం నలుగురు సీఐలు, ఐదుగురు ఎస్ఐలు, 50 మంది పోలీసులు విధుల్లో ఉంటారని డీఎస్పీ కేశప్ప చెప్పారు.

శృతి మించితే విషాదమే..

కొండపై జరుపునే సంబరాల్లో అపశృతులు దొర్లుతున్నాయి. ప్రమాదకర పరిస్థితులను పర్యాటకులు గుర్తించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం, అత్యుత్సాహంతో ప్రమాదకర విన్యాసాలకు పాల్పడటం ప్రాణాల మీదకు తెస్తోంది. గతంలో పీటీఎం మండలం టీ.సదుం గ్రామానికి చెందిన కోమలేష్ జమునా బిల్డింగ్ వెనుకున్న ప్రమాదకరమైన బండరాయిపై నుంచి జారి పడటంతో లోయలో పడ్డాడు. ఈ కింది ప్రాంతాల్లో పోలీసు భద్రత కల్పించకుంటే ఇబ్బందికరం.

- గాలిబండ కిందకు వెళ్తుంటారు. అలా దిగడంపై జాగ్రత్తగా ఉండాలి. కొందరు సాహసం చేస్తూ చాలాకిందకు వెళ్తుంటారు. అదుపుతప్పితే వెతకడం అసాధ్యం.
- పాత వ్యూపాయింట్ ఎదురుగా ఉన్న బండపైకి ఎక్కుతుంటారు. ఇది అత్యంత ప్రమాదకమైన ప్రాంతం. ఈ బండపైకి ఎక్కినవారిని చూస్తేనే ఆందోళన వ్యక్తం అవుతుంది. అలాంటిది యువకులు సాహసం చేస్తున్నమన్న భావనతో ప్రమాదాల అంచుకు వెళ్తున్నారు.
- కొత్త వ్యూపాయింట్ కింద నిలబడి ముందుకు వెళ్లడం ప్రమాదం. ఇది నిటారుగా..లోతుగా కనిపిస్తుంది. పట్టు తప్పితే జారీతే ఇక అంతే.
- జమునా బిల్డింగ్ వెనుకవైపు లోయలాంటి బండరాయిపై సంచారం ప్రమాదకరం. ఇక్కడ ఇప్పటికే రెండు ప్రమాదాల్లో ఇద్దరు యువకులు జారిపడి అదృష్టవశాత్తు ప్రాణాపాయం తప్పింది.

నిరుపయోగంగా సబ్సిడీ వ్యవసాయ పరికరాలు



వెలుగు కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న ఒంటిమడక యంత్రాలు, తేనేతయారీ యంత్రాలు

గుర్రంకొండ: గుర్రంకొండలోని వెలుగు కార్యాలయంలో సబ్సిడీ వ్యవసాయ పరికరాలు మూలనపడ్డాయి. గిరిజనులు తేనే తయారీ కోసం వినియోగించే యంత్రాలు కార్యాలయంలో తుప్పు పడుతున్నాయి. రైతులకు 50 శాతం సబ్సిడీపై పంపిణీ చేయడానికి వ్యవసాయ యంత్రాలు నాలుగేళ్ల క్రితం స్థానిక వెలుగు కార్యాలయానికి వచ్చాయి. మొత్తం 13 ట్రాక్టర్‌తో దున్నే ఒంటిమడకలు మంజూరయ్యాయి. ఒక్కో మడక విలువ రూ.14.666 కాగా అందులో 50 శాతం సబ్సిడీ ఉంటుంది. నిబంధనల మేరకు సబ్సిడీ పోను ఒక్కో రైతు రూ. 8330 చెల్లించాలి. వెలుగు గ్రామసమాఖ్యల ద్వారా వీటిని అవసరమైన రైతులకు పంపిణీ చేసేందుకు అధికారులకు అప్పట్లో ఆదేశాలు వచ్చాయి. అయితే కిందిస్థాయి సిబ్బంది వీటిని రైతులకు విక్రయించడంలో శ్రద్ధ చూపించడం లేదనే విమర్శలున్నాయి. దీంతో ఇవి వెలుగు కార్యాలయంలో ఓ మూలన పడిఉన్నాయి. వీటితో పాటు గిరిజనలకు ఉపాధి కల్పించడం కోసం తేనే తయారి చేసే యంత్రాలు అప్పట్లో మంజురయ్యాయి. 75 శాతం సబ్సిడీతో వీటిని పంపిణీ చేయాల్సి ఉంది. అయితే ఏళ్లు గడుస్తున్నా అధికారులు వీటి గురించి పట్టించుకోవడం లేదు. దీంతో వెలుగు కార్యాలయంలో ఓ మూలన వీటిని పడేశారు. వీటిని ఇలాగే వదిలేస్తే తుప్పు పట్టి అవకాశముంది. అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు చేపట్టాల్సి ఉంది.

వైఎస్సార్‌సీపీ మండల కార్యవర్గాల నియామకం



మాధవరెడ్డి   గణపతిరెడ్డి   చాంద్‌బాషా   చౌడేశ్వర   వాసుదేవరెడ్డి

బి.కొత్తకోట : తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఐదు మండలాలకు వైఎస్సార్‌సీపీ మండల కార్యావర్గాలను ప్రకటిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం జాబితాను విడుదల చేసింది. బి.కొత్తకోట మినహా మిగిలిన మండలాలకు అధ్యక్ష, కార్యవర్గాలను నియమించారు.

కురబలకోట మండల కమిటీ..

కురబలకోట అధ్యక్షుడిగా కే.వాసుదేవరెడ్డి, ఉపాధ్యక్షులుగా డి.అశోక్‌కుమార్, వి.ముస్తాక్, ప్రధానకార్యదర్శులుగా ఎం.గోపినాథ్ రెడ్డి, వి.శంకర్‌రెడ్డి, కే.శివశంకర్, కోశాధికారిగా జి.రమేష్, కార్యదర్శులుగా పి.రమణ,సి.రామయ్య, వైఈనారాయణ, ఎస్.అంజద్, బి.తులసీరాంరెడ్డి, కార్యవర్గసభ్యులుగా ఈ.చలపతి, ఎన్.మంజునాథ్, బి.వేణుగోపాల్‌రెడ్డి, ఆర్.శ్రీనివాసులు, బి.రవీంద్ర, శీతి సురేంద్రరెడ్డి, జి.కుమార్, జి.సోమశేఖర్‌రెడ్డి, కే.మహేష్, జి.సుబ్బారెడ్డి, ఎస్.కమల్‌బాషా, ఎం.భాస్కర్‌రెడ్డి, కే.మహబూబ్‌పీర్, ఎం.ఎర్రప్ప, కే.చంద్ర, సి.రమణారెడ్డి, ఎం.హరి నియమితులయ్యారు.

ములకలచెరువు మండల కమిటీ..

ములకలచెరువు మండల అధ్యక్షుడిగా కోటిరెడ్డి మాధవరెడ్డి, ఉపాధ్యక్షులుగా టి.శ్రీనివాసులు, డి.హనుమంతురెడ్డి, ప్రధానకార్యదర్శులుగా బి.రాజశేఖర్‌రెడ్డి, ఎం.నరసింహులు నాయుడు, ఎస్.ఫక్రుద్దీన్, కోశాధికారిగా ఎం.సుబ్బిరెడ్డి, కార్యదర్శులుగా ఎం.రామకృష్ణ, బి.హైదర్‌వలీ, ఎస్.అన్సర్‌బాషా, శేఖర్, రమేష్‌రెడ్డి, కార్యవర్గసభ్యులుగా కే.మాధిరెడ్డి, ఉపేంద్ర, లక్ష్మినారాయణ, చలపతి, శ్రీరాములు,వై.కృష్ణప్ప, సుధాకర్ రెడ్డి, కే.మహేష్, జి.సుబ్బారెడ్డి, ఎస్.కమల్ బాషా, ఎం.భాస్కర్‌రెడ్డి, కే.మహబూబ్‌పీర్, ఎం.ఎర్రప్ప, కే.చంద్ర, సి.రమణారెడ్డి, ఎం.హరి నియమితులయ్యారు.

పెద్దతిప్పసముద్రం మండల కమిటీ:

పెద్దతిప్పసముద్రం మండల అధ్యక్షునిగా ఎం.గణపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్.రవిశంకర్, ఏకే.కృష్ణారెడ్డి, ప్రధానకార్యదర్శులుగా ఎం.రామచంద్ర, ఎ.అశోక్‌రెడ్డి, జేసీబీ వెంకటరెడ్డి, కోశాధికారిగా జి.సుధాకర్, కార్యదర్శులుగా ఎం.రామకృష్ణ స్వామి, కే.శ్రీనివాసులు, కే.నారాయణ, పి.రాజశేఖర్, ఆర్.ఉత్తమరెడ్డి, కార్యవర్గసభ్యులుగా ఎం.వెంకటనారాయణ, టీఆర్.శ్రీనివాసులు, బి.నాగరాజరెడ్డి, డి.నాగరాజు, డి.అయూబ్‌ఖాన్, జి.రాధాకృష్ణ, ఎస్.రమేష్, కే.వెంకటరమణ, ఎస్.సోమశేఖర్‌రెడ్డి, బి.వెంకటరమణ, జి.రవి, ఎస్.కృష్ణారెడ్డి, జే.సాధిక్‌బాషా, ఎస్.సికిందర్‌బాషా, సి.మధుకర్‌రెడ్డి నియమితులయ్యారు.

పెద్దమండ్యం మండల కమిటీ:

పెద్దమండ్యం మండల అధ్యక్షునిగా చాంద్ బాషా, ఉపాధ్యక్షులుగా సి.రెడ్డెప్పరెడ్డి, కే.జగన్‌మోహన్, ప్రధానకార్యదర్శులుగా ఎం.సుబ్బారెడ్డి, డి.ఈశ్వర్‌రెడ్డి, ఎం.భాస్కర్, కోశాధికారిగా డి.వెంకటశివయ్య, కార్యదర్శులుగా ఎం.మహేశ్వర్, బి.మోహన్‌రెడ్డి, కే.రామాంజులు, జి.సుధాకర్, బి.అబ్దుల్ మునాఫ్, కార్యవర్గసభ్యులుగా వి.రవీంద్ర, బి.వెంకటరమణ, పి.ఆలంఖాన్, ఎం.అబ్దుల్లా, టి.అంజి, ఎం.శివయ్య, ఎస్.గౌస్, బి.గోపాల్‌నాయక్, పి.శ్రీనివాసులు, వై.లక్ష్మీపతినాయుడు, బి.రవీంద్రనాయక్, బి.శంకర్ నియమితులయ్యారు.

తంబళ్లపల్లె మండల కమిటీ:

తంబళ్లపల్లె మండల అధ్యక్షులుగా ఆర్.చౌడేశ్వర, ఉపాధ్యక్షులుగా వెంకటరెడ్డి, మహేష్ రెడ్డి, ప్రధానకార్యదర్శులుగా జే.జగదీష్, డి.వాసుదేవరెడ్డి, బి.రెడ్డెప్పనాయక్, కోశాధికారిగా షఫీ, కార్యదర్శులుగా బావాజాన్, చలపతినాయుడు, రమణారెడ్డి, మల్లప్ప, మధురాయల్, కార్యవర్గసభ్యులుగా రవి, శ్రీరాములు, శంకర్‌నాయక్, మురళీధర్, రామస్వామిరెడ్డి, రవీంద్రరెడ్డి, మహేష్, శివశంకర్‌రెడ్డి, డి.రమణారెడ్డి, ఆంజనేయులు నాయక్, ఆంజనేయులు, చలపతి నాయుడు, బి.వెంకటరమణ, పాపన్న నియమితులయ్యారు.

అభాగ్యులకు అండగా సీఎం సహాయనిధి



సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

బాధితులకు ఎమ్మెల్యే నవాజ్‌బాషా చెక్కుల పంపిణీ

మదనపల్లె: ఆపద సమయాల్లో అభాగ్యులకు సీఎం సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో.... బసినికొండ దర్గా సమీపంలో, జ్యోతి థియేటర్ ఎదురుగా జరిగిన అగ్ని ప్రమాదాల్లో ఆస్తినష్టం సంభవించిన బాధితులు, గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా వచ్చిన వినతిమేరకు... పాముకాటుతో మృతి చెందిన కుటుంబానికి, అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ సీఎస్ఆర్ నిధుల నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగనన్న ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అగ్నిప్రమాదాల్లో నష్టపోయిన బాధితులను పూర్తిగా ఆదుకోలేకపోయినప్పటికీ, జరిగిన నష్టాన్ని కొంతమేరకైనా ఆదుకునేందుకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. చెక్కులు తీసుకున్న వారిలో బి.ఎ.రాజేశ్వరమ్మకు రూ.1,60,000, గుర్రపుఖాదర్‌వలీ రూ.50వేలు, షేక్ అష్రఫ్ రూ.50వేలు, కమటకం సిద్ధమ్మ రూ.1లక్ష, రజిని రూ.1లక్ష, రమణ రూ.50వేలు, మహబూబ్‌బాషా రూ.50వేలు, ఎస్.రఫీ రూ.50వేలు ఉన్నారు. మొత్తం రూ.6,10,000కు సంబంధించి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.

పుస్తక నిక్షిప్త కేంద్రం ప్రారంభం



పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ ఉమ్మడి అధ్యక్షురాలు మధుబాల

కలికిరి: స్థానిక చదివేవాండ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందిరమ్మ కాలనీలో పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని ప్రారంభించారు. ఆదివారం జిల్లా గ్రంథాలయ ఉమ్మడి అధ్యక్షురాలు మధుబాల రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుస్తక పఠనం ద్వారా మానసిక ప్రశాంతత తోపాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మజలోకవర్ధన్, గ్రంథాలయ అధికారి విజయ కుమార్, హెచ్ఎం సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

● రెడ్డెమ్మకొండపై భక్తుల రద్దీ



సంతానం కోసం అమ్మవారి ఎదుటవరపడిన మహిళలు

మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన రెడ్డెమ్మతల్లి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఈసందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సంతానం కోసం మహిళలు అమ్మవారి ఎదుట వరపడ్డారు. సంతానం కలిగిన భక్తులు అమ్మవారికి చీరె, సారెలతో మొక్కులు చెల్లించుకొన్నారు. పలువురు భక్తులు ఆలయం వద్ద అన్నదానం చేశారు. తమిళనాడు, కర్ణాటకాతో పాటు రాయలసీమ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొన్నారు. – గుర్రంకొండ

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వాల్మీకిపురం: వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వెలుగు కార్యాలయం సమీపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అలాగే వివిధ పథకాలతో కూడిన క్యాలెండర్‌ను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కేశవ రెడ్డి, నాయకులు శ్రీధర్‌రాయల్, నీళ్లభాస్కర్, అబ్దుల్ కలీమ్, మహబూబ్‌బాషా, నరేంద్ర రెడ్డి, ఆనంద, రాయుడు, శ్రీనివాసులు శెట్టి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో మరిన్ని వైద్య శిబిరాలు

రామాపురం : మారుమూల గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు మోహన్ సిద్ధార్థ అన్నారు. మండలంలోని గువ్వలచెరువు గ్రామంలోని శ్రీ బాలాజీ విద్యానికేతన్ హైస్కూల్, నీలకంఠ్రావుపేట ఎంపీపీ ఉర్దూ పాఠశాలలో ఆదివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు మద్రాసు రాఘవరెడ్డి జ్ఞాపకార్థం ఆయన మనుమడు డాక్టర్ మోహన్‌సిద్ధార్థ, డాక్టర్ కావ్యలు, కడప సిద్ధార్థ న్యూరో కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో 250 మందికి వివిధ వ్యాధులకు సంబంధించిన చికిత్సలు చేసి ఉచితంగా మందులు అందించామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో బండారు తిమ్మారెడ్డి, రేఖం రామచంద్రయ్య, రెడ్డిబాబు, ముబారక్, సుబ్బయ్య, శీను, పాఠశాల యజమాన్యం, రెహనుమా బేగం, దర్బార్‌బాష, శివయ్య, రఘురాం, కుమార్, రేఖం ఆంజనేయులు పాల్గొన్నారు.

పాడి రంగం వృద్ధికి ప్రాధాన్యం

చిట్వేలి : మండలంలో పాడి రంగం వృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పశు పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చిట్వేలి ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ కె.డి.వరప్రసాద్ తెలియజేశారు. గోపాలమిత్ర వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఆదివారం కెకె వడ్డిపల్లి పాడిరైతులు నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ పాడి అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. 2024లో పిడుదులు, ఏలికపాముల నివారణకు చర్యలు చేపట్టామన్నారు. గాలికుంటు వ్యాధి నివారణకు 2024, జనవరి 2వ తేదీ నుంచి జాతీయ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఏడీ తెలియజేశారు. పశు సంవర్ధకశాఖ వారు పిడుదుల నివారణ మందులు, లివర్ టానిక్‌లు, మినరల్ మిక్షర్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది, పాడి రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కౌశల్ యోజనలో ప్రతిభ



ప్రశంసాపత్రం అందుకుంటున్న జయశ్రీ(ఫైల్)

మదనపల్లె సిటీ : విజయవాడ విజ్ఞాన భారతిలో జరిగిన కౌశల్ యోజన–2023 రాష్ట్ర స్థాయి పోస్టర్ ప్రజెంటెషన్‌లో మదనపల్లె మండలం బసినికొండ జెడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని బి.జయశ్రీ ×స్థిరమైన అభివృద్ధికి గ్రీన్ ఎనర్జీ× అనే అంశంపై ఆరవ స్థానం దక్కింది. ఎస్‌సీఆర్‌టీ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ సామినేని ఉదయభాను చేతుల మీదుగా మెమెంటో, రూ.1000 నగదును అందజేశారు. భాస్కరన్ గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. వీరిని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అభినందించారు.

హార్సిలీహిల్స్ పారిశుధ్యంపై ప్రణాళిక

- గాలిబండ వద్ద దుర్గంధంపై ఆర్డీఓ అసహనం
- నూతన వేడుకల కోసం అధికారులతో పరిశీలనలు
- డీజె మ్యూజిక్, ప్రదర్శనలు నిర్వహిస్తే కేసులు



హార్సిలీహిల్స్‌పై పరిశీలనలు చేస్తున్న ఆర్డీఓ, డీఎస్పీ, అధికారులు

బి.కొత్తకోట: బి.కొత్తకోట మండలంలోని పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌పై పారిశుద్ధ్యం పనులు నిరంతం జరిగేలా, వ్యర్థాలను అధికంగా పారబోస్తున్న దానిపై ప్రణాళికను అమలు చేస్తామని మదనపల్లె ఆర్డీఓ, హార్సిలీహిల్స్ టౌన్‌షిప్ కమిటీ చైర్మన్ ఎంఎస్.మురళీ అన్నారు. ఆదివారం డీఎస్పీ కేశప్ప, అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం పోలీసు, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. నూతన వేడుకల కోసం తరలివచ్చే వేలాది మందికి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కార్లను స్పోర్ట్స్ స్థలంలో నిలిపి ఉంచాలని, వివిధ ప్రాంతాల నుంచి నడిచే ఆర్టీసీ బస్సులు ఎక్కడ పడితే అక్కడ నిలపకుండా ఇదే ప్రాంతంలో నిలపాలని, ఇక్కడినుంచే బయలుదేరాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఆది, సోమవారాల్లో ప్రకృతి ప్రాంతాల్లో విద్యుత్‌దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించాలని సూచించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏర్పాట్ల కోసం ఆర్డీఓ కాలినడక పరిశీలనలు నిర్వహిస్తుండగా గాలిబండ వద్ద రోడ్డుపై దుర్వాసన రావడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. తర్వాత ఎంపీడీఓ శంకరయ్యతో పారిశుద్ధ్య పనులపై చర్చించారు. డీఎస్పీ కేశప్ప మాట్లాడుతూ నూతన వేడుకల పేరుతో ప్రయివేటు అతిథిగృహాల్లో డీజే మ్యూజిక్, నిషేధిత నృత్యాలు, ప్రదర్శనలు నిర్వహిస్తే కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ముఖద్వారం వద్ద సర్కిల్ :

హార్సిలీహిల్స్ ముఖద్వారం వద్ద అన్నమయ్య సర్కిల్ ఏర్పాటుపై ఆర్డీఓ మురళీ పరిశీలించారు. ఆర్‌అండ్‌బీ అధికారులతో బి.కొత్తకోట–మదనపల్లె రహదారి, ముఖద్వారం కలిపే మూడురోడ్ల మధ్యలో సర్కిల్ ఏర్పాటు చేసి అందులో అన్నమయ్య విగ్రహం ప్రతిష్ఠించేలా చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ చెప్పారు. ఈ కార్యక్రమాల్లో సీఐ శివాంజనేయులు, ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్, తహసీల్దార్ రఫీక్ అహ్మద్, ఎంపీడీఓ శంకరయ్య, ఆర్‌ఐ బాలాజీ, వీఆర్‌ఓ నరేంద్ర పాల్గొన్నారు.

కూచిపూడిలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న న్యాయాధికారి ప్రవీణ్‌కుమార్, ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య

మదనపల్లె సిటీ: కూచిపూడిలో మదనపల్లెకు చెందిన నాట్యశ్రీ లావణ్య గురుకులం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. హైదరాబాదు గచ్చిబౌలిలో జరిగిన భారత్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించి భారీ ప్రదర్శనలో కూచిపూడి విభాగంలో ఐన్యశ్రీ, శాశ్విత,లాస్యశ్రీ, జ్ఞాన సాయిశ్రీ,మనస్వి, భావన,దీక్ష, తన్విత, దేవాజ్ఞ, పానవ్య, స్నేహలత, ధాన్యశ్రీ, భవ్య పాల్గొన్నారు. కళావైభవంలో ×జనుత స్తబ్దం×కి లయబద్ధంగా ఎంతో అద్భుతంగా కూచిపూడి నాట్యం ప్రదర్శించారు ఇందుకుగాను వీరికి గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డును ప్రకటించి ధృవపత్రాలు పర్యవేక్షకులు గోపినాథ్ అందించారు. వీరిని స్థానిక బర్మావీధిలోని ఫంక్షన్ హాలులో ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. న్యాయాధికారి ప్రవీణ్ కుమార్,ఎస్.ఐ వెంకటసుబ్బయ్యలు అభినందించారు. కార్యక్రమంలో నాట్య గురువు లావణ్య, చిన్నపిల్లల వైద్యులు గోపినాథ్, న్యాయవాది సోమశేఖర్, మోటివేటర్ రామమూర్తి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



ఎర్రసానిపల్లెలో సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచు, అధికారులు

తంబళ్లపల్లె: మండలంలో ఆదివారం ఎర్రసానిపల్లె, పంచాలమర్రి గ్రామ పంచాయతీలలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర జరిగింది. సర్పంచులు సుగుణమ్మ, నాగేంద్రబాబు, ఏఓ రమణకుమార్ ఆధ్వర్యంలో సంకల్ప యాత్ర వాహనానికి స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశాలలో అధికారులు వారివారి శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న కేంద్ర పథకాల గురించి వివరించారు. వికసిత్ సంకల్పయాత్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాలలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఏపీవో అంజనప్ప, ఎంఈవో త్యాగరాజు, ఏఈలు అశోక్, సుజాత, నాయకులు భద్ర, వెంకటరెడ్డి, మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు అంకిరెడ్డిపల్లిలో జగనన్న సురక్ష

పెద్దతిప్పసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష రెండో విడత కార్యక్రమం ఈ నెల 2న మండలంలోని అంకిరెడ్డిపల్లిలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సేవా కార్యక్రమాలను విస్తృతం చేద్దాం



మాట్లాడుతున్న మానవత సంస్థ జిల్లా అధ్యక్షుడు క్రిష్ణమూర్తి

వాల్మీకిపురం: సమాజంలోని నిరుపేద ప్రజలను ఆదుకునేందుకే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న సేవలను మరింత విస్తృతం చేద్దామని ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు క్రిష్ణమూర్తి అన్నారు. ఆదివారం స్థానిక భగవాన్ సత్యసాయి మందిరంలో మానవత సంస్థ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకునేందుకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కేశవ రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, ఆనంద శెట్టి, రాజా రెడ్డి, రమణమూర్తి, పివి నారాయణ, కుమార్, మురళి, శంకర, చలపతి, సివి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో సమస్యలు పరిష్కారం



మాట్లాడుతన్న విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శంకరయ్య

వాల్మీకిపురం: విశ్రాంత ఉద్యోగులంతా ఐకమత్యంతో సమస్యలను పరిష్కరించుకుందామని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శంకరయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని కొత్తపేటవీధిలో ఏర్పాటు చేసిన తాలూకా విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ఉమ్మడి పోరాటం చేస్తామన్నారు. మన సంఘంలో ఎవ్వరికైనా సమస్యలు తలెత్తితే, ఆ సమస్యలను విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం పని చేస్తోందన్నారు. సంఘంలో సభ్యులకు ఏ సమస్యలున్నా సంఘం దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి సంఘం సభ్యులు అందరూ కలసి సమిష్టిగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, బివి రమణ, రామ్మూర్తి నాయుడు, రాజగోపాల్, మురళి తదితరులు పాల్గొన్నారు.

3న పింఛన్ల పంపిణీ

తంబళ్లపల్లె: పెంచిన పెన్షన్, కొత్తగా మంజూరైన పెన్షన్లు ఈ నెల 3వ తేదీన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. లబ్ధిదారులు 1,2 తేదీల్లో ఇవ్వలేదని ఆందోళన చేందాల్సిన అవసరం లేదన్నారు.

సారా విక్రేత అరెస్ట్

మదనపల్లె : సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్‌చేసి కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ వలీబాషు తెలిపారు. పట్టణంలోని కురవంకకు చెందిన పసలకిశోర్‌రెడ్డి(22), రెడ్డీస్ కాలనీలోని భాష్యం స్కూల్ సమీపంలో సారా విక్రయిస్తుండగా, అదుపులోకి తీసుకున్నామన్నారు. అతడి వద్ద నుంచి 5లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచినట్లు తెలిపారు.

ఆనందం.. విషాదం కాకూడదు

పెద్దతిప్పసముద్రం: నూతన సంవత్సర వేడుకల ఆనందం..విషాదం కాకూడదని ఎస్ఐ రవీంద్రబాబు హితబోధ చేశారు. ఆదివారం ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. మండల పరిధిలోని ప్రజలు శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా కుటుంబ సభ్యులతో ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అల్లర్లు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడటం, బహిరంగంగా మద్యం సేవిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.